
# నవభూమి

## జిల్లా అనుబంధం

19 జనవరి,2025 ఆదివారం | పేజీలు:6

www.epaper.navabhoomi.in

### కొత్త లే అవుట్‌లలో అధికారులు మౌలిక

# సదుపాయాలు కల్పించాలి



**బాపట్ల – నవభూమి :** గృహ నిర్మాణ శాఖ ద్వారా ఏర్పాటైన కొత్త లే అవుట్ లలో అధికారులు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. గృహ నిర్మాణ శాఖ, అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు.నూతనంగా ఏర్పడిన లే అవుట్ లలో 40% గృహ నిర్మాణాలు జరిగితే రహదారులు నిర్మిస్తామని కలెక్టర్ చెప్పారు. సదరు లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే గృహ నిర్మాణాలు మరింత వేగం పుంజుకుంటాయన్నారు. ప్రాథమిక సమస్యలన్నీ పరిష్కరించడానికి యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 287 లే అవుట్ లు ఉండగా పి ఎం ఏ వై కింద పక్కా గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలోని లే అవుట్ లను మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇప్పటికే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 287 లే అవుట్ లలో అత్యవసరంగా 195 సిసి రోడ్లు నిర్మించాలని గుర్తించినట్లు చెప్పారు. అలాగే 185 సిసి డ్రైన్లు నిర్మించాలన్నారు. 95 లే అవుట్ లకు సురక్షిత తాగునీరు సరఫరా చేయాల్సి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖ అధికారుల నివేదికపై కలెక్టర్ సమీక్షించారు. స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా 100 రోజుల అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలని. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష గృహాల గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాలు ఫిబ్రవరి 12వ తేదీ నాటికి చేరుకోవాలని ఆదేశించారు. పి ఎం ఏ వై కింద ప్రభుత్వం మంజూరు చేసే ఆర్థిక సహాయం రూ.2.50 లక్షలకు పెరగడం సంతోషదాయకమని కలెక్టర్ అన్నారు. నగదు పెంచి ఇస్తున్న పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ శరవేగంగా జరుగుతుందన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కింద 2,800 కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. పట్టణ ప్రాంతాలలో 305 కుటుంబాలను, గ్రామీణ ప్రాంతాలలో 89 కుటుంబాలను ఎంపిక చేశామన్నారు. మొత్తంగా జిల్లాలో 3,194 కుటుంబాలను అర్హులుగా గుర్తించినట్లు వివరించారు.

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**

వారందరికీ పక్కా గృహాలను మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే గృహాలను శరవేగంగా నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. గృహ నిర్మాణ పథకానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానించినట్లు వివరించారు. గృహ నిర్మాణాలు చేసుకునే స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రత్యేకంగా రుణ సదుపాయం కల్పించాలని ఆదేశించారు. 14,603 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలనే లక్ష్యానికి కేవలం 4,671 వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే పూర్తి చేయడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. నెలరోజుల గడువులో లక్ష్యాలను అధిగమించాలన్నారు. గృహ నిర్మాణాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు సూక్ష్మ ప్రణాళికతో ముందుకు సాగాలని వారిలో స్ఫూర్తిని నింపారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ లబ్ధిదారుల సర్వే పూర్తయిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. జిల్లాలో 19,787 మంది లబ్ధిదారులకు పక్కా గృహాలను 2017 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అందులో 14,000 మంది లబ్ధిదారులు తమ గృహ నిర్మాణాలను పూర్తి చేశారన్నారు. కేవలం ఇద్దరు మాత్రమే నిబంధనలు దాటి అదనపు ఇస్తీర్ణంలో గృహాలను నిర్మించుకున్నారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులంతా గృహాలను నిర్మించుకోలేదని వివరించారు. ఆమేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నట్లు చెప్పారు.ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజా ప్రతినిధులు, ముఖ్య అతిధులు ప్రభుత్వానికి ఇచ్చిన అర్జీలపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. కలెక్టరేట్ సిబ్బంది చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిర్లిప్తంగా విధులు నిర్వహించరాదని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ పీడి వెంకటేశ్వర్లు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### ఎన్టీ రామారావు పేరు కాదు.. తెలుగువారి

# ఆత్మగౌరవం

- అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన దివంగత నేత ఎన్టీఆర్
- టిడిపి సీతారాంపురం మండల కన్వీనర్ బత్తుల వినయ్ కుమార్
- బసినేనిపల్లిలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు
- ఎన్టీఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన టిడిపి నేతలు



**సీతారాంపురం,జనవరి 18,నవభూమి::** దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి.. ప్రజల గుండెల్లో స్థానాన్ని సంపాదించుకొని.. ఎన్టీ రామారావు అంటేనే పేరు కాదని.. తెలుగు వారికి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ సీతారాంపురం మండల కన్వీనర్ బత్తుల వినయ్ కుమార్ కొనియాడారు.దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా సీతారాంపురం మండల పరిధిలోని బసినేనిపల్లిలో ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు,ఎన్టీఆర్ అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీతారాంపురం మండల కన్వీనర్ బత్తుల వినయ్ కుమార్ మాట్లాడుతూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచనలతో సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం,ప్రగతి పదంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ప్రజాసేవ అంకితభావంతో పని చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నాయకత్వంలో ఉదయగిరి పారిశ్రామిక రంగంగా చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కానాల సిద్దయ్య,తురక వెంకటేశ్వర్లు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపన్నపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్





**దెందులూరు జనవరి 18 నవభూమి** గ్రామంలోని ప్రజలందరూ గ్రామాల అభివృద్ధికి ఇళ్లలో వాడకం నీరు రోడ్లపైకి రాకుండా చూడడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. గ్రామ టిడిపి అధ్యక్షులు చింత సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను తో పాటు పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు స్టాలిన్స్ బాబు. పీ కామేశ్వరి. వెల్ఫేర్ అసిస్టెంట్ సంపంగి సంపంగి గణేష్. ఇంజనీరింగ్ అసిస్టెంట్ సాయి శిల్ప. ఉద్యానవన శాఖ అసిస్టెంట్ మాధవి. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అశోక్. డిజిటల్ అసిస్టెంట్లు భాస్కర్. సాయి కృష్ణ. సర్వేయర్ అసిస్టెంట్లు సురేష్. దీపక్. గ్రామ రెవెన్యూ అధికారి మారగాని రామారావు. రంగనాథ్. మహిళ సంరక్షణ అధికారి కనకదుర్గ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# పోతునూరులో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం

**దెందులూరు జనవరి 18 నవభూమి** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి పోతునూరు గ్రామంలో నిర్వహించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త దోనేపూడి రాంబాబు. తెలుగుదేశం పార్టీ గ్రామ కార్యదర్శి నున్న లక్ష్మణ్ దెందులూరు నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొద్దేటి మోహన్ బాబు. టిడిపి నేత గండి రాజా బాయి రాంప్రసాద్. దొక్కు వెంకటేశ్వరరావు. తలారి దన్యకుమార్. జక్కుల ఆశాబాబు. లంక అప్పారావు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పోతునూరు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





## గోపన్నపాలెంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు

# ఎన్టీఆర్‌కు ఘననివాళులు

- దెందులూరు మండలం టిడిపి అధ్యక్షుడు మాగంటి, గ్రామ టిడిపి అధ్యక్షుడు చింత సుబ్బారావు
- ఎన్టీఆర్ ఇప్పటికీ ఎప్పటికీ యుగపురుషుడే









**దెందులూరు జనవరి 18 నవభూమి** దేశంలోనే అత్యంత ప్రజాదారణ కలిగిన నాయకుడుగా తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసి గర్వపడేలా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన ఆంధ్రుల ఆరాధ్య దైవం అన్న ఎన్టీఆర్ ఇప్పటికీ ఎప్పటికీ యుగపురుషుడేనని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). గోపన్న పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింత సుబ్బారావు అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా దెందులూరు మండలం గోపన్నపాలెం వేగవరం సెంటర్లో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి దెందులూరు మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింత సుబ్బారావు. గ్రామ టిడిపి సీనియర్ నాయకులు చలసాని శ్రీధర్ ల తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ నివాళులర్పించి కొద్దిసేపు మౌనం పాటించి వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. చలసాని శ్రీధర్ మారగాని సత్యనారాయణ. మాజీ ఎంపీటీసీ కొలంటి భవాని ప్రసాద్. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చమ్మలమూడి రాము. టిడిపి నేత బజారు గణేష్. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. పలగాని మంగారావు. కాటు శివ. సింహాద్రి సతీష్. కాళిదాసు సుబ్బారావు. తెలుగు యువత నాయకుడు బొర్రా చందు. ఏనుగు అచ్చారావు. జనసేన నాయకులు కొండేటి హనుమంతు. జనసేన తోట రామకృష్ణ. పూజారి శ్రీనివాసరావు. ఆళ్ల బాలాజీ. ఇలివేల సత్యనారాయణ. జిల్లా రవి. తదితరులు పాల్గొన్నారు

## విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఆంధ్రుల ఆరాధ్య దైవం

# అన్న ఎన్టీఆర్ ఎప్పటికీ పేదల దేవుడే

- ఎన్టీఆర్ ఆశసాధన కోసం ప్రతిఒక్కరం కలిసి పనిచేద్దాం
- దెందులూరు ఎమ్మెల్యే చింతామనేని ప్రభాకర్



**దెందులూరు జనవరి 18 నవభూమి** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి 90 పైగా శాతం మంది ప్రజల చేత శభాష్ అనిపించుకున్న ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు మాత్రమేనని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం నియోజవర్గ ముఖ్యమైన దెందులూరు గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా దెందులూరు నియోజకవర్గం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్. టిడిపి నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్ ,కొలుసు నాని. గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మోతుకూరి నాని బాబు టిడిపి నేతలతో కలిసి ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొటకల కిషోర్. యువనేత కొటకల గణేష్. టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని సుబ్బారావు. మైనార్టీ సెల్ నాయకులు. ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ జహీర్ అహ్మద్. పంచాయతీ వార్డ్ మెంబర్ బాలకృష్ణ బాబు. పలువురు మండల స్థాయి టిడిపి నాయకులు పాల్గొన్నారు

# చంద్రబాబు నివాసానికి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**గన్నవరం-నవభూమి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేరుకున్నారు. గన్నవరం ఎయిర్‌పోర్టు కు చేరుకున్న అమిత్ షాకు ఏపీ మంత్రులు వంగలపూడి అనిత, నారా లోకేశ్ (%చీుతీు ూశీనివఎ్టి%), అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్ పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. అలాగే ఎంపీలు కేశినేని చిన్ని, బాలశౌరి, సీఎం రమేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, బోడె ప్రసాద్, పత్తిపాటి పుల్లారావు ఆయనకు వెల్కమ్ చెప్పారు.

అనంతరం ఏపీ సీఎం చంద్రబాబు నివాసానికి రోడ్డుమార్గాన అమిత్ షా బయలుదేరారు. కాగా, విజయవాడ చేరుకున్న కేంద్ర హోంమంత్రికి మహిళలు పెద్దఎత్తున పూలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. అమిత్ షా వెంట నారా లోకేశ్, పురందేశ్వరి ఉన్నారు.

మరోవైపు చంద్రబాబు నివాసానికి జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే చేరుకున్నారు. కాగా, మరికాసేపట్లో కేంద్ర హోంమంత్రికి చంద్రబాబు విందు ఇవ్వనున్నారు.

## తెలుగు జాతి గర్వించదగ్గ మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్





**పుల్లల చెరువు,జనవరి 18,నవ భూమి** మాజీ ముఖ్యమంత్రి, దివంగతనేత పద్మశ్రీ డాక్టర్ నందమూరి.తారక రామారావు తెలుగుజాతి గర్వించదగ్గ మహెూన్నతవ్యక్తి అని టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల.ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.టిడిపి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ పయ్యావుల.ప్రసాద్ మాట్లాడుతూ,తెలుగుదేశం పార్టీని స్థాపించి,ఆరు నెలల్లో అధికారాన్ని కైవసం చేసుకున్న వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.ఎన్టీఆర్ హయాంలో రాష్ట్రం స్వర్ణయుగంగా మారిందన్నారు.2 రూపాయలకు కిలో బియ్యం పథకం,క్రాంతి పదం బోర్లు ఎన్టీఆర్ చలవే నన్నారు.తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచాడన్నారు.తెలుగు చిత్ర సీమలో రారాజుగా వెలిగాడాని అన్నారు.ఆ మహనీయుని స్మరించుకోవడం మన అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడిపాటి.ఓబులేష్,ఎంపిటిసి1 మెడికొండ.రాధాకృష్ణ,నీటి సంఘ అధ్యక్షులు కొలుకులూరి.కుమార స్వామి,టిడిపి నాయకులు మెడికొండ.లక్ష్మీనారాయణ,గజ్వ ల్లి.భాస్కరరావు, ఉప్పల.హనుమంతరావు, మాజీ సర్పంచ్ వేముల. కృష్ణయ్య,మాజీ ఎంపిటిసి కాయకోకుల. ఇదెమ్మ,పట్టణ అధ్యక్షులు కుడుముల.లాలయ్య,ప్రధా నకార్యదర్శిబలిగౌడుగుల.కృష్ణమూర్తి,బడిపాటి.ఆంజనేయులు, ఎస్.చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నేడు జనసేన జిల్లా నాయకులు స్వర్గీయ డాక్టర్ ముద్దుకూరి సంతాప సభ

### 19న జనసేన జిల్లా నాయకుడు డాక్టర్ మద్దుకూరి చంద్రశేఖర్ పెద్ద కార్యం

**దెందులూరు జనవరి 18 నవభూమి** జనసేన పార్టీని ఏలూరు జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మరింతగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేసిన రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ ఈనెల 19వ తేదీన నిర్వహించనున్నారు. పలువురు జిల్లా మరియు రాష్ట్ర. జనసేన పార్టీ నాయకులు దెందులూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన వీర మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ కార్యక్రమానికి. జనసేన నాయకులు మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభను (పెద్ద కార్యం) ఈనెల 19వ తేదీన ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులు తెలిపారు. ఈ సంతాప సభ కార్యక్రమానికి తెలుగుదేశం భాజపా జనసేన నాయకులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు



### పరిశుభ్రత మన జీవన

# విధానంలో భాగం కావాలి

- రోడ్లు ఊడ్చి చెత్తను క్లీన్ చేసిన ఎమ్మెల్యే చింతమనేని.మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి
- దెందులూరులో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం







**దెందులూరు జనవరి 18 నవభూమి** మంచి ఆరోగ్యదాయక మైన జీవితానికి పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరి జీవితంలో పరిశుభ్రత భాగం కావాలని, తద్వారా మెరుగైన ఆరోగ్యంతో పది కాలాల పాటు సంతోషంగా జీవిస్తామని దాంతోపాటు గ్రామాల సైతం దోమల నివారణకై చెత్తాచెదారం పెరగకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పేర్కొన్నారు. నియోజవర్గం ముఖ్య కేంద్రమైన దెందులూరులో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా దెందులూరు నాలుగు రోడ్ల కూడలిలో గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. నియోజవర్గ క్లస్టర్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ టిడిపి అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు. దెందులూరు ఎంపీడీవో శ్రీదేవి. పంచాయతీ కార్యదర్శి అనూష ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ 2025 కార్యక్రమాన్ని దెందులూరు మండలం అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు మండల స్థాయి నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. రోడ్లను ఊడ్చి చెత్తను శుభ్రం చేశారు. మానవహారం నిర్వహించి స్వచ్ఛభారత్ కు కట్టుబడి ఉన్నామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ ఇకపై ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించనున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య వంతులను చేయడం అవశ్యమన్నారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోగలుగుతామని, ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్ధాల వల్లే ఇటీవల బుడమేరుకు వరద జన నివాసాలపై మళ్లిందన్నారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు అందరూ కాలుష్య రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దామన్నారు.ఎన్నో కొత్త రకాల వైరస్ లు నేటి ప్రపంచంలో మానవాళికి సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో రోగనిరోధక శక్తిని మరింత పెంపొందించుకోవడానికి తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పసుమర్తి మధుబాబు. కసుకుర్తి రామకృష్ణ. సాగునీటి వినియోగదారుల గోదావరి కాలువ డీసీ చైర్మన్ వెలమాటి రాంబాబు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**మాడుగుల జనవరి 18 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక దుర్గాలమ్మ ఆలయ సమీపంలోని సంత ప్రాంతం లో స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అనకాపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంత ప్రాంతం లో పారిశుధ్య కార్మికులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి ఒక్కరూ పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి అని చెప్పారు.అలాగే పరిసరాల పరిశుభ్రత కు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం అందరిచే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపీ రాజారాం , ఎంపిడిఓ కె.అప్పారావు , తహసిల్దార్ కె.రమాదేవి , ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లెజెండరీ బ్లడ్‌క్యాంప్‌కు విశేష స్పందన-రక్తదానం చేసిన కూటమి నాయకులు







**నవభూమి జనవరి 18** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్బంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . అనంతరం ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ బ్యాంక్ ను ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈరోజు సందర్బంగా భారీగా కూటమి నాయకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని ఎరిక్షన్ బాబు అభినందించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు

## కే.జే పురం గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**మాడుగుల జనవరి 18 నవభూమి** : మండలం లోని కే.జే పురం గ్రామం లో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి , స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం గ్రామ టీడీపీ నాయకుల ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ పేద ప్రజల హృదయాల్లో చీర స్థాయి గా నిలిచిపోతారని చెప్పారు.తెలుగు వారి ఖ్యాతి నీ ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదలకు కిలో బియ్యం 2 రూపాయలకు అందించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలకుర్తి శ్రీనివాసులు , మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు కర్రి నాగమణి , గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు రాపేటి జోగినాయుడు , కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఆదిబాబు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే

# స్వచ్ఛత హి దివాస్ లక్ష్యం

- ప్రతిఒక్కరూ గ్రామాల పరిశుభ్రతలో భాగస్వాములు కావాలి
- అధికారులు, నాయకులు





**కౌతాళం, జనవరి18 నవభూమి :** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలనే నినాదంతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛత హి దివాస్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని కూటమి నాయకులు, ఎంపీడీవో సుబ్బరాజు, గ్రామ సర్పంచ్ పాల్ దిన కార్ పేర్కొన్నారు. శనివారం గ్రామపంచాయతీ లో ఏర్పాటుచేసిన స్వచ్ఛత ఈ దివాస్ కార్యక్రమాన్ని కూటమి నాయకులు ప్రారంభించారు. గ్రామపంచాయతీ నుండి ర్యాలీగా వెళ్లి బస్టాండ్ మరియు బిస్మిల్లా సర్కిల్ లో డ్రైనేజీల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛత హి దివాస్ లక్ష్యమని చెప్పారు. ప్రతిఒక్కరూ గ్రామాల పరిశు భ్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛత హి దివాస్ కార్యక్రమాలు ప్రతి నెల మూడవ శనివారం చేపడతామన్నారు.ప్రతి ఒక్కరూ గ్రామాన్ని శు భ్రపరిచే విధంగా సహకరించాలని కోరారు. మంత్రాలయం నియోజకవర్గ సీనియర్ నాయకులు ఉలిగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, వెంకట పతి రాజు, అడివప్ప గౌడ్,సతీష్ నాయుడు జనసేన రామాంజి నేయులు, కాశి, రహిమాన్, దొడ్డన్న గౌడ్,సిద్దు,కొట్రేష్ గౌడ్, వీరేష్, రామచంద్ర,టిప్పు సుల్తాన్.కురు గోడ్,కత్రికి మాజీ సర్పంచ్ చంద్ర, రామలింగ, సోమన్న, లింగేష్, సచివాలయం సిబ్బంది గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేటగా తీర్చిదిద్దుతా

**కొత్తపేట నవభూమి :**ప్రజలు, ప్రభుత్వాధికారులు, రాజకీయ నాయకులు అందరి సమష్టి కృషితో కొత్తపేటను స్వచ్ఛ కొత్తపేటగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం కొత్తపేటలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు పాల్గొని రోడ్లను శుభ్రం చేసి చెత్తను తొలగించారు.అనంతరం కొత్తపేట బస్టాండ్ సెంటర్ లో నిర్వహించిన మానవహారంలో సత్యానందరావు పాల్గొని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడం తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.నెలకొక థీమ్ చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు నేడు కడప జిల్లా మైదుకూరులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ





కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు.రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సత్యానందరావు పిలుపునిచ్చారు.అలాగే సమష్టి కృషితో స్వచ్ఛ కొత్తపేట కోసం అందరూ నడుం బిగించాలని కోరారు.స్వచ్ఛ కొత్తపేట లక్ష్యం కోసం చేపట్టాల్సిన పనులు,చర్యల కోసం కృషి చేస్తానని ఇందుకోసం అందరూ మద్దతు తెలపాలని సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, కంఠంశెట్టి శ్రీనివాస్,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

### ఘనంగా ఎన్టీఆర్‌వర్ధంతి వేడుకలను నిర్వహించిన టీడీపీ నాయకులు

### ఎన్టీఆర్ ఆశయాలను సాధిద్దాం





**కౌతాళం, జనవరి18 నవభూమి:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టీడీపీ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బస్సప్ప, మంత్రాలయం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉలిగయ్య ,మోహన్ రెడ్డి, కొట్రేష్ గౌడ్, సురేష్ నాయుడు , సతీష్ నాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక నివాసంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఒక అన్నగా ఒక ఆప్తుడిగా మహిళలకు సమాన ఆస్తి హక్కు , పట్వారి వ్యవస్థ ను రద్దు చేస్తూ పేదవారికి రెండు రూపాయల కిలో బియ్యం అందించిన ఘనత ఒక ఎన్టీ రామారావుకే దక్కిందన్నారు. నాటక రంగంలో చెరగని ముద్ర వేశాడన్నారు. కారణజన్ముడిగా ఎన్టీఆర్ నిలిచారని ఆనందం వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ 29 వర్ధంతి కార్యక్రమంలో బయటపడ్డ కూటమి నాయకుల వర్గ విభేదాలు వేర్వేరు చోట్ల వర్ధంతి వేడుకలు నిర్వహించిన నాయకులు ఎటుపోవాలో తెలియని అయోమయ స్థితిలో కూటమి కార్యకర్తలు మండల కేంద్రమైన కౌతాళంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను నాయకులు చేపట్టారు. ముందుగా చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఎన్నికల్లో టికెట్ కేటాయించినప్పటి నుండి నేటి వరకు కూటమి ప్రభుత్వంలో మరోసారి వర్గ విభేదాలు బయటపడ్డాయి. కౌతాళం మండల కేంద్రంలో వేర్వేరు చోట్ల నాయకులు వర్ధంతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎల్ఎల్సి కాల్వ చైర్మన్ టిప్పు సుల్తాన్ , రైతు సంఘం నాయకులు ఆడివప్ప గౌడ్ , రమేష్ గౌడ్ , దొడ్డన గౌడ్ , కురుగోడు , కాశీ విశ్వనాథ్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు , కామారం మాజీ సర్పంచ్ రంగస్వామి , కాత్రికి మాజీ సర్పంచ్ చంద్ర , మాజీ ఎంపీటీసీ చౌదరి బసవరాజు ,ఎరిగేరి రామలింగ,రెహమాన్ , కురుబ వీరేష్ , లింగేష్ , కుంబులూరు సర్పంచ్ వీరేష్ , సిద్ధు , కామారం రంగస్వామి , అలీ సాబ్ , చౌదరి సోమన్న , ఎ.నదిచాగి రామన్న గౌడ్, మహమ్మద్ దనీఫ్ , రిజ్వాన్ , మహబూబ్, హసన్ భాష , జాఫర్ , జనసేన కార్యకర్తలు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. కూటమి పార్టీలో వర్గ విభేదాల వల్ల ఎటు వెళ్లాలో తెలియక కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.

# బియ్యం మాయం కేసులో మరో ముగ్గురికి బెయిల్


**మచిలీపట్నం-నవభూమి :** వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని గోడౌన్ నుంచి బియ్యం మాయం కేసులో అరెస్ట్ చేసిన నలుగురు నిందితులలో ముగ్గురికి స్పెషల్ మొబైల్ కోర్టు న్యాయమూర్తి శనివారం బెయిల్ మంజూరు చేశారు. ఈ కేసులో వీరిని ఈ నెల 12వ తేదీన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందులో ఏ7గా ఉన్న మాతా వెంకటేశ్వరరావు (ధాన్యం వ్యాపారి), ఏ9 గోపిశెట్టి నాంచారయ్య (ఆటోడ్రైవర్), ఏ11 కందుల బాపూజీలకు (బియ్యం వ్యాపారి) బెయిల్ మంజూరైంది. మరో నిందితుడు, ఈ కేసులో ఏ8గా ఉన్న పంతగాని నాగేశ్వరరావు శనివారం బెయిల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. నాగాయలంక ఎంఎల్ఎస్ (మల్టీ లెవల్ స్టాక్) పాయింట్‌లో నాగేశ్వరరావు గతంలో పనిచేశారు. ఇక... ఏ10గా ఉన్న డొక్కు నాగరాజు ఇటీవల మరణించారు.

### ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా

# పని చేయటం గర్వకారణం

- ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుంది
- ఎంపీ వేమిరెడ్డి,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్





**నెల్లూరు,జనవరి 18,నవభూమి:** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్,నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ,రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య లు పాల్గొని.. స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు తెలుగుజాతికి గర్వకారణం అని కొనియాడారు.ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందని.. ఆయన సేవలను గుర్తు చేశారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమం,అభివృద్ధి రెండిటిని సమంగా చేస్తూ.. రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు.తాతకు మించి ప్రజలకు సేవ చేయాలని నారా లోకేష్ ముందుకెళ్తున్నారని తెలియజేశారు.ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయటం గర్వకారణం అని,ఎన్టీఆర్ నినాదమైన ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంను అనే సిద్ధాంతాన్ని అందరూ పాటించాలని కోరారు.అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి,తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని కొనియాడారు.సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి నందమూరి తారక రామారావు అని సేవలను గుర్తు చేశారు.నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే అందరూ కొనసాగించారన్నారు.ఎన్టీఆర్ వారసుడిగా చంద్రబాబు ఆంధ్ర రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు.ఎన్టీఆర్ యుగపురుషుడు కోటి సభ్యత్వాలను ఆయన మనవడు నారా లోకేష్ ఎన్టీఆర్ కు అంకితం చేశారన్నారు.పార్టీని లేకుండా చేస్తామని ఎంతోమంది ప్రగల్భాలు పలికి చివరికి ఏమి చేయలేక పోయారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మామిడాల మధు,మైనుద్దిన్,ఎల్సి రమణారెడ్డి,కొండూరు పాల్శెట్టి,భూలక్ష్మి,రేవతి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి,బ్రహ్మం గుప్తా,తదితరులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాల సృష్టికర్త

# దివంగత నేత 'ఎన్టీఆర్'

- ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి
- ఎన్టీఆర్‌వర్ధంతి సందర్భంగా 32వ డివిజన్లో అన్నదానం ◆ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు,జనవరి 18,నవభూమి::** దివంగత నేత,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి.. ప్రజల గుండెల్లో స్థానంతో పాటు సంక్షేమ పథకాలు సృష్టికర్తగా దివంగత నేత ఎన్టీరామారావు పేరును సంపాదించుకున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కొనియాడారు.దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి 29వ వర్ధంతి సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం గదిలోని 32వ డివిజన్ ప్రాంతంలో డైకస్ రోడ్డు సెంటర్ దగ్గర దివంగత నేత నందమూరి తారకరామా రావు చిత్రపటానికి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్,టీడీపీ నాయకులు శైలేంద్ర బాబు,ఖాదర్ బాషా,షేక్ కలాం,మేఘనాథ్ సింగ్,తోట సునీల్, మీరా,రాము,పట్నం అరుణమ్మ, జహీర్,ఆసిఫ్ బాషా,షాహిద్,ముఫీద్, ఖాలీద్, అజీజ్,చిన్న ఖాదర్ బాషా,బాలాజీ, బాపూజీ, కాలేషా,రఫీ, ఫయాజ్,ఇంతియాజ్,ప్రసాద్, పెంచలయ్య ,షాహిమ్ షా,కామాక్షి, మహేశ్వరీ,సంధాని,మూర్తి, తేజ,ఖలీల్, మంజూర్, సుభాని,మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.



## వాహనదారులను రహదారి భద్రతపై అవగాహన




**బాపట్ల – నవభూమి:** జాతీయ రహదారి భద్రతా మసోత్సవాలలో భాగంగా శనివారం రవాణా,పోలీస్ శాఖలు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటుగా వాహనదారులను రహదారి భద్రత పై అవగాహన కల్పించారు. స్థానిక అంబేద్కర్ స్టేట్యూ సెంటర్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ ధరించడం వలన ఉపయోగాలను, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చెయ్యడం,మద్యపానం సేవించి వాహనాలను నడపడం వలన సంభవించే ప్రమాదాలను వాహనదారులకు తెలియచెయ్యడమైనది. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి. కె.పరంధామ రెడ్డి మాట్లాడుతూ తల్లి తండ్రులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో జాగ్రత వహించాలని , 18 సంవత్సరాల వయసు నిండి లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే పిల్లలకు వెహికల్ డ్రైవ్ చెయ్యడానికి అనుమతించాలని ఆయన కోరారు. పరిణతి లేకుండా డ్రైవ్ చేస్తే ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉందని, తరువాత బాధ పడి ప్రయోజనం ఉండదని తల్లి తండ్రులు గ్రహించాలని అన్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడవద్దని ఆయన కోరారు. హెల్మెట్ ధరించకుండా తనిఖీలలో పట్టుబడితే వెయ్యిరూపాయలు జరిమానాతో పాటు 3 నెలల పాటు లైసెన్స్ రద్దు చేయబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహన తనిఖీ దారులు డి. రంగా రావు, కె.ప్రసన్న కుమారి , టౌన్ సి.ఐ ఆర్.రాంబాబు,సహాయ మోటార్ వాహన తనిఖీ దారులు అంకమ్మరావు, సురేష్ లతో పాటుగా రవాణా శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

### ఎన్టీఆర్ భారత రత్న ప్రకటించాలి.ఎమ్మెల్యే బండారు

**మాడుగుల జనవరి 18 నవభూమి** : మండల కేంద్రం మాడుగుల లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,దివంగత నేత , స్వర్గీయ నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ ఎన్టీఆర్ కి భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ పేద ప్రజల హృదయాల్లో చిర స్థాయి గా నిలిచిపోతారని అన్నారు. పేద ప్రజల కు కిలో బియ్యం 2 రూపాయలకే అందించిన ఘనత ఆయనకే సొంతం అని అన్నారు.తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన మహనీయుడు ఎన్టీఆర్ అని చెప్పారు.ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఎన్టీఆర్ నీ స్ఫూర్తి గా తీసుకోవాలని సూచించారు.అనంతరం మాడుగుల , కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు , రొట్టెలు పంచారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు , అద్దేపల్లి జగ్గారావు, మరువాడ ఈశ్వర రావు , గ్రామ టీడీపీ అధ్యక్షులు వడ్డాది రంజిత్ వర్మ , లెక్కల కాసు బాబు , వర్మ , కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొట్నాల త్రినాధ్ రావు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





### ప్రతి మూడో శనివారం

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**బాపట్ల – నవభూమి :** పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శనివారం రాజీవ్ గాంధీ కాలనీ 3వ వార్డ్ లో స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్ది దేశంలోనే పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి మూడో శనివారం “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్” కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కడప జిల్లా, మైదుకూరు పట్టణంలో ప్రారంభించారన్నారు. రాష్ట్ర మొత్తం ఈ కార్యక్రమాన్ని ఏక దీక్షతో నిర్వహించే విధంగా పూర్తిస్థాయి లో సూచనలు చేశారన్నారు. ప్రతి వార్డు, గ్రామ, పట్టణ, జిల్లాలో పరిశుభ్రతను ఎలా పాటించాలి అనేది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను మొదలు పెట్టాలన్నారు. మన ఇంట్లో ఉండే చెత్తను మూడు రకాలుగా విడగొట్టాలన్నారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను వాటిని విడివిడిగా చేయాలన్నారు. తడి చెత్త కుళ్ళిపోయి ఎరువుగా మారు తుందన్నారు. ఇది రైతులకు, మన పెరట్లోని చెట్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పొడి చెత్త కుళ్లే స్వభావం లేనిదని అన్నారు. వీటిని మన ఇంటి దగ్గర పారిశుధ్య కార్మికులు వచ్చి సేకరిస్తారన్నారు. ప్రమాదకరమైన వస్తువులను కొనుగోలు చేయుటకు అనేక సంస్థలు పోటీపడుతున్నాయని అన్నారు. ఈ మూడు రకాల చెత్తను పంచాయతీలలో పంచాయతీరాజ్, పట్టణాల్లో మున్సిపాలిటీలు సేకరించడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి ఒక ఆర్ ఎఫ్ ఐ డి ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు దాన్ని స్కాన్ చేసి మీరు ఎన్ని బకెట్ల చెత్తని ఇస్తున్నారో లెక్కిస్తుందన్నారు. తద్వారా పాయింట్లు ఇవ్వడం జరుగుతుందని, ఎక్కువ పాయింట్లు వచ్చిన వారికి ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగు తుందన్నారు. ప్రజలందరూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా “స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్” కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుచున్నదన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణపై అధికార యంత్రాంగం పర్యవేక్షిస్తుందన్నారు. ప్లాస్టిక్ ను వాడకుండా ఉంటే సగం పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామన్నారు. అందరూ ఈరోజు నుండి ప్లాస్టిక్ వాడటం ఆపేసి జనపనార, కాటన్ తో తయారు చేసిన వస్తువులను వాడాలన్నారు. శుభకార్యాలలో స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న– బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కష్టానికి ప్రతిఫలంగా మనమందరం ఆయన మార్గంలో నడవాలని అన్నారు. ప్రభుత్వ విధివిధానాల్లో భాగంగా ప్రజలు బాగుండాలన్నారు. మున్సిపాలిటీ వ్యవస్థ ప్రజలకు చేదోడు వాదోడుగా పనిచేయాలన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి అందించే విధంగా ఉండాలన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. వీటన్నింటికీ మూలం పరిశుభ్రత అని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. సమస్త జీవులు, ప్రజలు, సుఖ సంతోషాలతో ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా ఉండుటకు మన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. ఈ విధంగా చేస్తే మనం కలలు కంటున్నా స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ బాపట్లని సాధిస్తామన్నారు. పరిసరాల పరిశుభ్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిధులను ఖర్చు చేస్తుందన్నారు. మున్సిపల్ అధికారులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. తద్వారా ప్రజలు చైతన్యం పొందుతా రన్నారు.

జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి









ప్రజలు ఇంటి పన్ను, నీటి పన్నులను సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహద పడాలన్నారు.– బాపట్ల,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం యొక్క బాధ్యత అని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్య పరిస్థితులు బాగుంటాయని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక రకాలైన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించిన ప్రజల భాగస్వామ్యం ఉండాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేనిదే ఆ కార్యక్రమాలు విజయవంతం కావనిఆయన అన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్తులై స్వచ్ఛ బాపట్ల ను, ప్రజల ఆరోగ్యాలను కాపాడే విధంగా ముందుకు సాగాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్, బాపట్ల శాసనసభ్యులు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కలసి ప్రజలతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుట పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తాసిల్దార్ సలీమా, రెడ్ క్రాస్ నారాయణభట్టు తదితరులు పాల్గొన్నారు.

## మోద కొండమ్మకు హారతి ఉద్ధరణ విరాళంగా అందజేసిన భక్తులు

**మాడుగుల జనవరి 18 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు హారతి ఉద్ధరణ ని విరాళంగా అందజేశారు.గ్రామానికి చెందిన భక్తులు కలిమి ఈశ్వర రావు చినమ్మాలు దంపతుల కుమారుడు కలిమి శివ , శ్రీ సాయి శివ దంపతులు 200 గ్రాముల వేలి ఉద్ధరణ నీ ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ సంజీవరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాయపు రెడ్డి కొండలరావు ముమ్మిన రమణ బాబు పడాల అప్పలనాయుడు గంగిరెడ్డి లింగన్న జొన్నపిల్లి నాగరాజు , కలిమి గోపాల్, జాజి మొగ్గల చిరంజీవి , పోతిన జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

